క్లుప్తంగా

ఆనందపురంలో అన్నసంతర్పణ



అన్నసంతర్పణ ప్రారంభిస్తున్న సర్పంచ్ చందక లక్ష్మి, నాయకులు

ఆనందపురం : స్థానికంగా ఉన్న నారాయణేశ్వర స్వామి ఆలయంలో గురువారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణను స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి ప్రారంభించారు. సుమారు రెండు వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు. నాయకులు షిణగం రామారావు, చందక అప్పలస్వామి, షిణగం చిన్న రామారావు, కొట్యాడ రమాదేవి, చందక అప్పలనాయుడు, మేడిశెట్టి రామ్‌జీ, చందక శంకరరావు, ధనియాల సాయి, కొట్యాడ సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



ఎండాడలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీపీ జాన్ మనోహర్, సిబ్బంది

పీఎం పాలెం / కొమ్మాది: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నార్త్ జోన్ ఏసీపీ జాన్ మనోహర్ హెచ్చరించారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ జాతీయ రహదారి వద్ద పలు వాహనాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను తరలించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వాహనం నడుపుతూ ఫోన్‌లో మాట్లాడరాదన్నారు. డ్రైవ్‌లో భాగంగా ఆటోలను తనిఖీ చేశారు. వాటిలో అమర్చిన సౌండ్ సిస్టమ్‌ను తొలగించారు. జాతీయ రహదారికి ఇరువైపులా పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలకు వీల్ లాక్ చేశారు. సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపే వారిపైనా, హెల్మెట్ ధరించని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ ప్రసాద్, ఎస్ఐలు మురళీకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కొమ్మాది: స్థానిక కే 3 కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం, సింధూరాభిషేకం చేశారు. అనంతరం వెయ్యిమందికి పైగా భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

అంకితభావంతో వైద్య వృత్తిలో రాణింపు

కొమ్మాది: వైద్య వృత్తిలో రాణించాలంటే అంకితభావంతోపాటు సామాజిక బాధ్యత అవసరమని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్.ఆదినారాయణరావు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం – 2023 బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులకు గురువారం నిర్వహించిన వైట్ కోట్ ధారణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు తెల్లకోటు ప్రాధాన్యతను అర్థం చేసుకుని విలువలతో వృత్తిలో ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శశి ప్రభ, ప్రో వీసీ బి.గీతాంజలి పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

పద్మనాభం: లేగ దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచాలని డీఎల్‌డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు సూచించారు. మండలంలోని వెంకటాపురంలో గురువారం 70 పెయ్యిలతో నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనను ఆయన తిలకించారు. నేటి లేగ దూడలే రేపటి ఆవులుగా మారి పాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పి.రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ ఎన్.కరుణాకర్, ఏడీ బి.వి.రమణ, రేవిడి ఎంపీటీసీ సభ్యుడు సీర సూరప్పడు, వెంకటాపురం సర్పంచ్ కర్రి రమణ, కోన రమణ, పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అభిషాకళకు అభినందనలు



అభిషాకళ

మధురవాడ: జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు మధురవాడకు చెందిన అభిషాకళ ఎంపికైంది. ఈమె మధురవాడ ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఇటీవల విశాఖలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచింది. డిసెంబర్ 12 నుంచి 15 వరకు చండీఘర్‌లో నిర్వహించే పోటీలకు ఎంపికవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మధురవాడలో నిర్వహించిన కార్యక్రమంలో కోచ్ గంగాధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

సామాన్యుల సంబరాలకు చక్కని వేదికలు



చిట్టివలస పెరికివీధిలో సుందరంగా నిర్మించిన సామాజిక భవనం



చిట్టివలసలో సామాజిక భవనం లోపలి భాగం

- సచివాలయం పరిధిలో ఒక్కో సామాజిక భవనం
- చురుగ్గా నిర్మించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

తగరపువలస: గతంలో ఏ ఫంక్షన్ నిర్వహించుకోవాలన్నా రోడ్డే దిక్కు.. ఆ అవకాశమూ లేకపోతే అప్పులు చేసి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను ఆశ్రయించాల్సిందే.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక సచివాలయ పరిధిలో ఓ సామాజిక భవనం నిర్మించడంతో సామాన్యులకు ప్రయోజనకరంగా ఉంటోంది. పైసా ఖర్చు లేకుండా ప్రశాంతంగా చక్కని వేదికపై ఉత్సవాలు, ఫంక్షన్లు నిర్వహించుకుంటున్నారు.

గత ప్రభుత్వాలు ప్రజల సామాజిక ఉత్సవాలు, ఫంక్షన్లు నిర్వహించుకోవడానికి సరైన వేదికలు నిర్మించి ఇవ్వలేదు. ప్రభుత్వం తరఫున మండలానికో కల్యాణమండపం కూడా ఉండేది కాదు. టీడీపీ హయాంలో కొత్తగా సామాజిక భవనాలు, కల్యాణమండపాలు నిర్మించకపోగా... 2018లో సంతపేట గొల్లవీధిలో ఉన్న ఎన్టీఆర్ కల్యాణ మండపాన్ని కూల్చివేసి... కొత్తది నిర్మిస్తామని స్థానిక ప్రజలను నమ్మించి మోసం చేశారు. 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం బంగ్లామెట్ట వద్ద షాదీఖానాలో వంటగది, టాయిలెట్లు నిర్మిస్తామని ముస్లింలను దగా చేసింది. అదే ఏడాది చిల్లపేటలో రూ.10 లక్షలతో నిర్మించతలపెట్టిన కల్యాణమండపం పునాదుల దశలోనే ఆగిపోయింది. 2000లో భీమిలి మున్సిపాల్టీ పాలకవర్గం (టీడీపీ చైర్మన్) సంతపేట రెడ్డి వీధి రామాలయంలో అసంపూర్తిగా కల్యాణ మండపం నిర్మించింది. దీంతో ఇప్పటికీ షాదీఖానా నిరుపయోగంగా ఉండిపోయింది. దీంతో స్థానికులు తమ ఇళ్లలో జరిగే ఫంక్షన్లు, సామాజిక ఉత్సవాలు రహదారులపై టెంట్లు వేసి నిర్వహించుకునేవారు. ఈ కారణంగా ఇతరుల రాకపోకలకు ఇబ్బంది కలిగేది. ఆర్థికంగా బలమైన వర్గాల వారు రూ.లక్షలు వెచ్చించి ఖరీదైన ఫంక్షన్ హాళ్లను బుక్ చేసుకుని తమ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు.

సచివాలయ పరిధిలో సామాజిక భవనం

2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో కొత్తగా సామాజిక భవనాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అవసరమైన చోట్ల సామాజిక భవనాల మరమ్మతులు చేపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా కూడా కొత్తగా సామాజిక భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారు. దీంతో చాలా గ్రామాల్లో సామాజిక భవనాల నిర్మాణం, మరమ్మతులు జోరుగా సాగుతున్నాయి.



చిట్టివలస సామాజిక భవనం ముఖద్వారం



- జీవీఎంసీ 1వ వార్డు చిట్టివలస పెరికివీధిలో రూ.36.80 లక్షలతో నూతనంగా సామాజిక భవనం నిర్మించారు. ఆవరణలో టైల్స్‌తో సుందరీకరించి, టాయిలెట్లు, వంటశాల నిర్మించారు.
- జీవీఎంసీ 1వ వార్డు సంతపేట ఎస్సీ కాలనీలో రూ.32 లక్షలతో సామాజిక భవనం నిర్మించారు.
- జీవీఎంసీ 2వ వార్డు డెక్కతిపాలెంలో రూ.45.90 లక్షలతో నూతనంగా సామాజిక భవనం నిర్మించారు.
- జీవీఎంసీ 2వ వార్డు గ్రంథాలయ వీధిలో రూ.26 లక్షలతో సామాజిక భవనానికి అదనపు అంతస్తు నిర్మించారు.



డెక్కతిపాలెంలో నిర్మించిన సామాజిక భవనం

కళ్ల ముందే అభివృద్ధి



సీఎం జగన్ అన్నివర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. అందులో భాగంగా మురికివాడలు, పేద ప్రజలు ఉండే ప్రాంతాల్లో నిర్మిస్తున్న, మరమ్మతులు చేస్తున్న సామాజిక భవనాల అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోంది. సామాన్య ప్రజలు శుభ కార్యక్రమాలు చేసుకునేందుకు ఇవి చక్కని వేదికలుగా ఉపయోగపడుతున్నాయి.

– నీలాపు సన్యాసమ్మ, సంతపేట

హామీలు అమలు చేస్తున్నారు



సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు అవసరమైతే ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నారు. చెప్పిందే చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక బురద జల్లుతున్నాయి. మళ్లీ జగనే ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుంది. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారు.

– తెడ్లాపు అప్పలరాజు, తగరపువలస

ప్రజా సంక్షేమ ప్రభుత్వం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేసి చూపిస్తుంది. కళ్లుండీ చూడలేని కబోధులుగా ప్రతిపక్ష నాయకులు వ్యవహరిస్తున్నారు. గతంలో ఇంతలా అభివృద్ధి ఎప్పుడూ జరగలేదు. స్వార్థంతోనే అధికార పక్షంపై బురద జల్లుతున్నారు. మా మద్దతు సీఎం జగన్ సంక్షేమ ప్రభుత్వానికే.

– బోనిల బంగారురాజు, బంగ్లామెట్ట

సీఎం జగన్‌తోనే సామాన్యులకు మేలు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



నగరంపాలెంలో పతాకావిష్కరణలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వాంబే కాలనీలో జెండా ఎగురవేస్తున్న పోతిన శ్రీనివాసరావు, తదితరులు

భీమునిపట్నం: మరోసారి సీఎం జగనే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైతే ప్రతి ఒక్కరికీ మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జీవీఎంసీ 3వ వార్డు అప్పికొండ వీధిలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమై ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు సీఎం జగన్ నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా నెరవేర్చారన్నారు. మధ్యవర్తులు, అవినీతి, వివక్షకు తావులేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కరోనా మహమ్మారి వల్ల సుమారు మూడు సంవత్సరాలు తీవ్ర సంక్షోభం ఎదురైనా అభివృద్ధి, సంక్షేమం కొనసాగించడం సీఎం జగన్ గొప్పదనమన్నారు. ఇంత మంచి జరుగుతున్న తరుణంలో మళ్లీ జగనే సీఎం కావాలని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, సచివాలయ కన్వీనర్ రంభుక్త దేవి, నాయకులు కదిరి ఎల్లాజీ, మైలిపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి ఎల్లాజీ రావు, బాకి రమణారెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, అనపర్తి సూర్యప్రకాశరావు, బోని సంజీవరావు, ఎచ్చర్ల హరి, ప్రగడ చంటి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ఉజ్వల భవిష్యత్

మధురవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జీవీఎంసీ 6వ వార్డు మధురవాడ భగవాన్‌దాస్ కాలనీలో గురువారం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు సున్నా వడ్డీకే రుణాలు, విద్యార్థులకు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఇళ్లు, ఇంటి స్థలాలు వంటివి అందించారన్నారు. సచివాలయ వ్యవస్థ, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీవె జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. శ్రావణ్‌కుమార్, వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, గౌరవ అధ్యక్షుడు, జీసీఎస్ కన్వీనర్ గాదే రోశిరెడ్డి, బెల్లాన ప్రసాద్, పోతిన సూరిబాబు, పిళ్లా సూరిబాబు, సియాద్రి కనకరాజు, పీఎం పాత్రుడు, పోతిన మూర్తిబాబు, వాండ్రాసి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

- 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 5వ వార్డు నగరంపాలెంలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. సచివాలయ కన్వీనర్ కాశ్మీర్ అప్పారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు అప్పన్న, ఎన్.బాబ్జి, గణేష్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 7వ వార్డు వాంబేకాలనీలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగురవేశారు. సచివాలయ కన్వీనర్లు ఎం.పోలరాజు, పి.శ్రీనివాస్, ఎస్.నాగరత్నం, నాయకులు పి.ఎల్లాజీ, వేగి రామిరెడ్డి, సత్తిబాబు, వరలక్ష్మి, ఆశాజ్యోతి, పద్మ పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీ నరసింహారావు

ఆనందపురం : రాష్ట్రంలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ జీవీఎల్ నరసింహారావు కోరారు. మండలంలోని మామిడిలోవలో గురువారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, జల జీవన్ మిషన్ వంటి పథకాల వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో అడపా లవరాజు, మామిడిలోవ సర్పంచ్ బలిరెడ్డి చంటి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటుభుక్త రామానాయుడు, మండల అధ్యక్షుడు మీసాల రాము నాయుడు, నాయకులు వాసుపల్లి శ్రీహరి, బండారు అనీల్ కుమార్, గండ్రెడ్డి వెంకటరావు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

తగరపువలస: ఇటీవల సత్యసాయి సేవా సంస్థల విద్యా విభాగం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు నలుగురు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 11 మంది విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 8, 9వ తరగతి విద్యార్థులు ఎస్.అపురూప, పి.ప్రీతికృప మొదటి స్థానంలో నిలిచారు. 8వ తరగతికి చెందిన యు.గౌతమ్ రెండో స్థానంలో, ఎ.జాహ్నవి మూడో స్థానంలో నిలిచారు. వీరిని చిట్టివలస సమితి కన్వీనర్ జి.సత్యనారాయణ, అంబేడ్కర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వై.జగన్నాథస్వామి అభినందించారు.

సమన్వయంతో దీపోత్సవం విజయవంతం



మాట్లాడుతున్న ఈవో నానాజీ బాబు

పద్మనాభం: అందరూ సమన్వయంతో పని చేసి డిసెంబర్ 12న జరగనున్న అనంత పద్మనాభ స్వామి దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈవో నానాజీ బాబు కోరారు. పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి కల్యాణ మండపంలో గురువారం దీపోత్సవంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ మెట్లకి ఇరువైపాలా తుప్పలుతొలగిస్తామన్నారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, తాలాడ పద్మనాభం, కాళ్ల నగేష్ కుమార్, కంటుబోతు ఎర్నాయుడు పాల్గొన్నారు.

4 నుంచి మహిళలకు శిక్షణ

పీఎం పాలెం : శిష్ట కరణాల సేవా సంఘం, శ్రీ హెల్ప్ ఆల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మెహందీ, కంప్యూటర్ శిక్షణ డిసెంబర్ 4 నుంచి ఇవ్వనున్నట్టు ఆ రెండు సంఘాల అధ్యక్షుడు డెంకాడ అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన పలు అంశాలపై మాట్లాడారు. సంఘం ప్రతినిధులు మండపకురిటి లక్ష్మి, డొంకాడ వసంత, పి.దుర్గాదేవి, లొడగల రాఘవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విజేతలకు బహుతులు అందజేస్తున్న కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక

మధురవాడ: పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జీవీఎంసీ 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక సూచించారు. జీవీఎంసీ 6వ వార్డు బక్కన్నపాలెంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ వార్షిక సాంస్కృతోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. డాక్టర్ రెవరెండ్ సిస్టర్ ఉడుముల సాంబ, మధురవాడ పేరిష్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ ప్రకాష్, కరస్పాండెంట్ సిస్టర్ జెసీల, హెచ్‌ఎం సిస్టర్ యేగ్దలీన పాల్గొన్నారు.

బాధితుడికి సాయం చేయాలని వినతి



భాస్కరరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భీమునిపట్నం: తగరపువలసలో నాలుగు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో జస్వంత్ దుస్తుల దుకాణం పూర్తిగా దగ్ధంకాగా, దాని పక్కనున్న ఎస్‌కే రెడ్డి మోడల్ రెడీమేడ్ షాపులోకి కూడా మంటలు వ్యాపించడంతో రూ.7 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లింది. దీనిపై ప్రభుత్వ పరంగా తనకు సాయం చేయలని కోరుతూ షాపు యజమాని వెంపాడ సంతోష్‌రెడ్డి గురువారం ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఆయతోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, 3వ వార్డు ఇన్‌చార్జి ఎస్.కరుణాకరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, చిల్ల గణేష్‌రెడ్డి ఉన్నారు.

తగరపువలస: ఇటీవల అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఎస్‌కే రెడీమేడ్స్ దుకాణం యజమాని వెంపాడ సంతోష్‌కుమార్‌కు నష్టపరిహారం ఇప్పించాలని చిట్టివలస లేబర్ యూనియన్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యేను కొండపు ఈశ్వరరావు, కానూరి రాంబాబు, అల్లం గోవిందరావు తదితరులు కలిశారు.

నిర్మాణ సామగ్రి రోడ్డుపై ఉంచితే చర్యలు

కొమ్మాది: గృహ నిర్మాణం కోసం తీసుకొచ్చిన నిర్మాణ సామగ్రి ఇసుక, పిక్క, ఇటుకలు వంటివి ఇష్టానుసారంగా రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి హెచ్చరించారు. గురువారం పెద రుషికొండలో ఆమె పర్యటించారు. ఓ వ్యక్తి పెద రుషికొండ 80 అడుగుల రోడ్డు ఫుట్‌పాత్‌ను కొంత మేర ధ్వంసం చేయడంతోపాటు, ఇటుక, ఇసుక వేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బీచ్ రోడ్డును సుందరంగా తీర్చిదిద్దుతుంటే కొందరు నిర్మాణ సామగ్రి ఉంచి ధ్వంసం చేస్తుండడం సరికాదన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.

70 ఏళ్ల నాటి కల సాకారం



చిన్నాపురంలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: తమ అనుభవంలో సుమారు 70 ఏళ్ల నుంచి భూములున్నా పట్టాదారు పాసు పుస్తకాలు లేక ఇబ్బంది పడుతున్న రైతుల కలలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాకారమయ్యాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చిన్నాపురంలో 73 ఎకరాల ఎల్ట్‌వర్ భూములు సాగు చేసుకుంటున్న వంద మంది రైతులకు గురువారం పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. పది గ్రామాలకు చెందిన 70 మందికి 83 ఎకరాల అసైన్డ్ భూములను జిరాయితీగా మార్చి సాగు హక్కు పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ట్‌వర్ భూములు సాగు చేసుకుంటున్న వంద కుటుంబాలు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా గతంలో తిరిగానా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ సమస్య తన దృష్టికి రావడంతో కలెక్టర్‌తో మాట్లాడి పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భాస్కరరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, తహసీల్దార్ కోరాడ వేణుగోపాలరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కొయ్య సత్యనారాయణ, కొయ్య సూరిబాబు పాల్గొన్నారు.

'తూర్పు కాపు' భీమిలి అధ్యక్షుడిగా సూర్య వెంకటరావు



తగరపువలస: జై భవానీ తూర్పు కాపు సంఘం భీమిలి నియోజకవర్గం అధ్యక్షుడిగా పతివాడ సూర్య వెంకటరావు నియమితులయ్యారు. ఈ సంఘానికి కార్యదర్శిగా చెల్లూరి అచ్యుతరావు, కోశాధికారిగా పతివాడ నాగరాజు, నిర్వహణ కార్యదర్శిగా పతివాడ అప్పలనాయుడు ఎంపికైనట్లు సంఘ ప్రతినిధులు వెల్లడించారు.

జగన్ పాలనలోనే సంక్షేమ పథకాల అమలు

పద్మనాభం: ప్రజలకు మేలు చేసే వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలా...? జనానికి కీడు చేసే వ్యక్తి చంద్రబాబు సీఎం కావాలా..? ప్రజలు నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మద్ది గ్రామంలో గురువారం రాత్రి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయితే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. చంద్రబాబు స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ మాఫీ చేస్తానని మోసం చేశారన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేశారన్నారు. మద్దిలో సంక్షేమ పథకాల కోసం రూ.23 కోట్లు ఖర్చు చేశామన్నారు. అనంతరం డిసెంబర్ 12న జరగనున్న అనంత పద్మనాభ స్వామి దీపోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముందుగా రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. పాట్నూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి, సంక్షేమ పథకాల మంజూరు ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, మద్ది సర్పంచ్ బుగత సన్యాసమ్మ, పాట్నూరు సర్పంచ్ బేపల భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు తోనంగి దివ్య, వైఎస్సార్ సీపీ నాయకులు బుగత సత్యనారాయణ, బుగత శ్రీనివాసరావు, సుంకర బంగారప్పడు, సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, బుగత ఎర్నాయుడు, మొకర అప్పలనాయుడు, తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

జన్యు చికిత్సతో ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట

కొమ్మాది: క్యాన్సర్‌తోపాటు ప్రాణాంతక వ్యాధులకు జన్యు చికిత్స ద్వారానే అడ్డుకట్ట పడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ద కల్టివేషన్ ఆఫ్ సైన్స్ పరిశోధకుడు, జోద్‌పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సురజిత్ సిన్హా పేర్కొన్నారు. గీతంలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవ జన్యువుల లోపాల వల్ల సంభవించే వ్యాధులను జన్యు చికిత్స ద్వారానే మొదటి దశలోనే అంతం చేయాలని, లేకుంటే జీవితాంతం ఇబ్బంది పెడతాయన్నారు.